## మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ కోర్టు

సబ్‌కోర్టును తాత్కాలికంగా కోదాడ ఎంపీపీ కార్యాలయం లోకి మార్చిన సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి, సివిల్ జడ్జి సురేశ్

కోదాడ, నవంబర్ 11 : కోదాడ నూతన కోర్టు భవనం పూర్తయ్యేంత వరకు తాత్కాలికంగా రెండు సంవత్సరాల పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కాగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారి వర్షం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, దేవబత్తిన నాగార్జున, ఎలక సుధాకర్, సిలువేరు వెంకటేశ్వర్లు, శరత్‌బాబు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, సీతారామరాజు, బండి వీరభద్రం, అబ్దుల్, రహీం, కడారు వెంకటేశ్వర్లు, శ్రీధర్, హేమలత, నవీన్, హుస్సేన్, మంద వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం, నవంబర్ 11 : గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. నాలుగు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రతిభను చాటి పాఠశాలలకు మంచి పేరు తేవాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తొమ్మిది పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్‌రెడ్డి, డీసీఓ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పద్మ, వెంకటేశ్వర్లు, అరుణకుమారి, విజయలక్ష్మి, ఎంఈఓ ఉపేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ బాణాల కవిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్, నాయకులు, పుల్లారెడ్డి, నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలి : ఏఎస్పీ

ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌జీఎం క్రికెట్ అకాడమీలో సోమవారం నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ నల్లగొండ జోన్, ఎన్‌పీఎల్ జోన్ లెవల్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణ డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ పుష్పలత, నరేశ్, హరిత, సైదులు, దివ్య, కోహిత పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజనను సద్వినియోగం చేసుకోవాలి

సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పిస్తున్న సురేశ్‌గౌడ్

పెన్‌పహాడ్, నవంబర్ 11 : పోస్టల్‌శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆడ పిల్లలకు అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని లింగాల, గరిడేపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోని మేదారం గ్రామంలో సోమవారం బ్రాంచ్ తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. అప్పుడే పుట్టిన బాలికల నుంచి పదేండ్లలోపు బాలికలకు సుకన్య సమృద్ధి యోజ పథకం వరమన్నారు. ఆడపిల్లల వివాహానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీపీఎంలు పెండెం తిరుపయ్య, చవగాని రాంబాబు, చలిగంటి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## కుటుంబ సర్వేలో అనవసర ప్రశ్నలను తొలగించాలి : సీపీఐ

పాలకవీడు, నవంబర్ 11: ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో అనవసర ప్రశ్నలను తొలగించాలని సీపీఐ నాయకుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వహించిన సర్వేపై నిప్పులు చెలరేగిన రేవంత్‌రెడ్డి నేడు అర్థం లేని ప్రశ్నలతో సర్వే జరిపించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కేవలం జనాభాలో ఏ కులం వారు ఎంత శాతం మంది ఉన్నారని మాత్రమే చేయాల్సి ఉండగా ఎన్ని కుక్కలు, పిల్లులు ఉన్నాయని, అర్థం లేని 75 ప్రశ్నలతో ప్రజలను విసిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. సమావేశంలో నాయకులు ముళ్ల జానయ్య, చిలకరాజుశ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు అక్కాచెల్లెళ్లు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గాయత్రి, ప్రియాంక

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : ఇటీవల మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 బాస్కెట్ బాల్ ఎంపికలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ కళాశాల విద్యార్థులు లావుడి గాయత్రి, ప్రియాంక ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ తెలిపారు. గిరిజన కుటుంబానికి చెందిన హరినాయక్ నీలా దంపతుల కుమార్తె గాయత్రి, ప్రియాంక ఇద్దరు అక్కాచెల్లెళ్లు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డితో పాటు అధ్యాపకులు అభినందించారు.

## వికారాబాద్ కలెక్టర్ మీద దాడి హేయమైన చర్య

హుజూర్‌నగర్, నవంబర్ 11 : వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని రాష్ట్ర పంచాయతీ సెక్రటరీ జిల్లా అధ్యక్షుడు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు. హుజూర్‌నగర్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సేవలో ఉన్న అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
TATA LPT 3718
BS III12-2016 model
TS19T1261Deal
No : AVK02165D
Cell No. 9959445310
D No.797, 1st Floor,
Bharath Reddy Complex,
Opp: MRO Office, Main Road, Kodad-508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూర్: 9182777638

# సూర్యాపేట మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

- నేడు మార్కెట్‌కు సెలవు ప్రకటించిన అధికారులు

సూర్యాపేట మార్కెట్‌లో ధాన్యం రాశులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : ఐకేపీ కేంద్రాల్లో కాంటాలు మొదలు పెట్టకపోవడంతో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు గత వారం రోజులుగా ధాన్యం భారీగా వస్తున్నది. మార్కెట్‌లో ఈ నామ్ విధానం అమలవుతుండడం, ధాన్యానికి మంచి ధర వస్తుండడం, కాంటాలు, ఎగుమతులు వెంటవెంటనే జరిగి సాయంత్రం వరకు రైతు చేతిలో డబ్బు పడుతుండడంతో రైతులు సూర్యాపేట మార్కెట్‌ను ఆశ్రయిస్తున్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్‌కు ఈ సీజన్‌లోనే అత్యధికంగా 52,511 బస్తాల ధాన్యం వచ్చింది. బీపీటీ 2,249 బస్తాలు రాగా క్వింటా రూ. 2,019 నుంచి రూ. 1,618, బీపీటీ పాతవి 80బస్తాలు రాగా రూ. 2,649 నుంచి రూ.1,926, జై శ్రీరాం 37,069 బస్తాలు రాగా రూ. 2,464 నుంచి రూ.1,503, ఐఆర్ 64.. 5170బస్తాలు రాగా రూ.2,153 నుంచి రూ.1.866, హెచ్ ఎంటీ 7,860 బస్తాలు రాగా రూ. 2,117నుంచి రూ.1,613, హెచ్‌ఎంటీ పాతవి 21 బస్తాలు రాగా రూ.1,789 ధర పలికింది. మార్కెట్‌కు ధాన్యం అధికంగా వస్తుండడంతో కమీషన్‌దారులు, వ్యాపారులు తేమ, తాలు పేరు చెబుతూ రైతుల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన చేస్తున్నారు. మార్కెట్‌కు భారీగా ధాన్యం వస్తుండడంతో మార్కెట్‌లో కాంటాలు, ఎగుమతులకు ఆటంకం లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు మంగళవారం మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ సంతోష్‌కుమార్ తెలిపారు. మార్కెట్‌కు అధికంగా వస్తున్న ధాన్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఏడాది మాదిరిగానే టోకెన్ విధానం ప్రవేశపెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.

### ల్యాండ్ సర్వే జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

సూర్యాపేట, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) :జిల్లా ల్యాండ్ సర్వే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ వై.వెంకట్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని కోదాడ డివిజన్ శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతు దొంగరి వెంకటేశ్వర్లు నుంచి భూమి సర్వే చేసేందుకు రూ.10వేలు లంచం తీసుకున్నట్లు రైతు ఫిర్యాదు మేరకు విచారణ జరిపి సస్పెండ్ చేసినట్టు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

### దక్కన్‌లో పర్యావరణ, ఖనిజ వారోత్సవాలు

పాలకవీడు, నవంబర్11: మండలంలోని భవానీపురం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారం పర్యావరణ, ఖనిజ వారోత్సవాలను నిర్వహించినట్లు దక్కన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు, సీజీఎం నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ నెల 16 వరకు దక్కన్ ఫ్యాక్టరీ ఆవరణలో పర్యావరణ, ఖనిజ వారోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. కార్మికులు, సిబ్బంది భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని, ప్లాస్టిక్ రహిత ఆవరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో దక్కన్ ప్రతినిధులు, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

### డీటీఎఫ్ నూతన కమిటీ

నూతన అధ్యక్షుడు ఆనంద భాస్కర్

పెన్‌పహాడ్, నవంబర్ 11 : డీటీఎఫ్ మండల నూతన అధ్యక్షుడిగా ఆనంద భాస్కర్‌ను ఆ సంఘం సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాసీం, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఉమర్ తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

### ధాన్యం ట్రాక్టర్లలో స్పీకర్లు వాడితే చర్యలు : ఎస్ఐ

గరిడేపల్లి, నవంబర్ 11 : రైతులు వడ్లను పొలాల నుంచి రైస్ మిల్లులకు తరలించే ట్రాక్టర్లలో స్పీకర్లను వాడుతూ పెద్ద శబ్దంతో వెళ్తున్నారని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మిల్లులకు ట్రాక్టర్ల మీద బోరెంలతో నింపుకుని వెళ్తున్న సమయంలో పెద్ద శబ్దంతో పాటలు పెట్టుకుని వెళ్తున్నారని, దాని వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాల హారన్ వినపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు.

### నిరుద్యోగుల సమస్యల పరిష్కరించాలి : ఏఐవైఎఫ్

నేరేడుచర్ల, నవంబర్ 11 : నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో సోమవారం ఏఐవైఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న అనేక పోరాటాల్లో ఏఐవైఎఫ్ భాగస్వామ్యం అవుతుందన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు భరత్, సతీశ్, హరీశ్ తదితరులు ఉన్నారు.

### మొబైల్ ఫోన్ అప్పగింత

తుంగతుర్తి, నవంబర్ 11 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బాధితుడికి సోమవారం పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన షేక్ జాని కొన్ని రోజుల క్రితం సెల్‌ఫోన్ పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడని, సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి సెల్‌ఫోన్‌ను కనిపెట్టి అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సతీశ్, హోంగార్డు రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వినూత్న రీతిలో ఇంగ్లిష్ ఒకాబులరీ క్విజ్

ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లిష్ ఒకాబులరీ క్విజ్ నిర్వహిస్తున్న టీచర్లు

సూర్యాపేట, నవంబర్ 11(ఆత్మకూర్.ఎస్) : మండల పరిదిలోని ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వినూత్న రీతిలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ క్విజ్‌ను నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ఇంగ్లిష్‌పై విద్యార్థులకు పట్టు రావాలనే ఆలోచనతో ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఒకాబులరీ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాసిత్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్ని తరగతుల నుంచి పిల్లలను తీసుకొని ఆరు గ్రూపులుగా చేసి భిన్నమైన పద్ధతుల్లో క్విజ్ నిర్వహించారు. దీనిలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొనగా విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు రమణ, వేణు, పుష్పకుమారి, విజయ్‌కుమార్, రవి, వెంకటేశ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నియోకవర్గ అధ్యక్షుడు శ్రీనునాయక్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీను నాయక్, బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శ్రీనునాయక్ అన్నారు. నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కుంటుపడిపోతున్నాయన్నారు. గెలిచిన 100 రోజుల్లో అమలు చేస్తామన్నా 420 హామీలు సంవత్సరం కావస్తున్నా అతీగతి లేదని విమర్శించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి లేని నిధులు ముసీ ప్రక్షాళనకు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పల్లెపంగు నాగరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి నాగార్జున, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి నాగ శేఖర్, గరిడేపల్లి సోషల్ మీడియా కార్యదర్శి నగేశ్, నాయకులు వాసు, నాగయ్య తదితరులు ఉన్నారు.

## కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ డీఈ సత్యారావు

సర్వేను పరిశీలించి సూచనలిస్తున్న డీఈ సత్యారావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను మున్సిపల్ డీఈ సత్యారావు సోమవారం పట్టణంలోని 12, 13, 18వార్డుల్లో పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లకు తగిన సూచనలు అందజేశారు. ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్‌కార్డు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకొని అడిగిన సమాచారానికి సమాధానం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు ఎండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఈఈ మనోజ్‌కుమార్, వార్డు అధికారులు శ్వేత, సుజాత, నాగునాయక్ తదితరులు ఉన్నారు.

నాగారం : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో సమగ్ర కుటుంబ కుల గణన సర్వే కొనుసాగుతున్నది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. ఎన్యూమరేటర్లు విజయలక్ష్మి, నాగచారి సిబ్బంది ఉన్నారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అర్వపల్లి, నవంబర్ 11 : మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్‌లో 2008-2009 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని గత స్మృతులు గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ బ్యాచ్‌లో నలుగురు గవర్నమెంట్ ఉద్యోగం సాధించారని, మిగతా అందరూ వివిధ రంగాల్లో స్థిరపడి సమాజంలో గౌరవంగా నివసిస్తున్నారని, తకు గర్వంగా ఉందని ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిటిసార కొమరవెల్లి, ఎండీ మహమ్మద్ అలీ, పద్మజ, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

- ఆసుపత్రి నిర్వాహకులే కారణమంటూ బంధువుల ఆందోళన

మృతదేహంతో దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లగడ్డలో నివాసం ఉంటున్న కొత్తపల్లి కిరణ్మయి(30)కి వివాహం కాగా ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కిరణ్మయి నాలుగు నెలలుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నది. కాగా అదే ఆసుపత్రిలో ఆప్తామాలజిస్టుగా పని చేస్తున్న ఓ డాక్టర్ వేధిస్తున్నట్లు పలుమార్లు కుటుంబ సభ్యులతో చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు సర్ది చెప్పి ఆసుపత్రిలో పని బంద్ పెట్టాలని సూచించగా కిరణ్మయి కుటుంబాన్ని పోషించుకునేందుకు తప్పదని అలాగే విధులకు వెళ్లింది. కాగా సోమవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లిన కిరణ్మయిని ఉద్యోగం నుంచి తీసేవేశామని, ఇక ఆసుపత్రికి రావద్దని చెప్పడంతో మనస్థాపం చెందిన ఆమె ఇంటికి వచ్చి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు కిరణ్మయి మృతికి ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టరే కారణమని, వారిని అరెస్టు చేసి తమ కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ లయన్స్ కంటి ఆసుపత్రి ముందు మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు మృతురాలి భర్త ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రజావాణికి 39 దరఖాస్తులు

- ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
- ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 11 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి సమస్యలపై విన్నపాలను స్వీకరించారు. శాఖల వారీగా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వివరాలు నివేదిక పంపాలని, హాజరు శాతం సరిగా లేని వారి పనితీరును పర్యవేక్షించాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంపై కమిటీలను ఏర్పాటు చేసి మండలాలు, మున్సిపాల్టీల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చదువురాని వారిని గుర్తించి మొదటి దశగా 27,840 మందికి వలంటీర్స్ ద్వారా చదువు నేర్పిస్తారని, దీని కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతంగా జరుగాలని ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్‌లు జాగ్రత్తగా నింపాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54,626 ఇండ్లను సర్వే చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డీడబ్ల్యూఎంఓ జగదీశ్‌రెడ్డి, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, డీఆర్‌డీఓ వి.అప్పారావు, డీఎంఅండ్ హెచ్‌ఓ కోటాచలం, డీఈఓ అశోక్, సీపీఓ ఎల్.కిషన్, డీజీడీఓ శంకర్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీసీఓ పద్మజ, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, పశు సంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ అధికారి సీతరాంనాయక్, పీడీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్‌నాయక్, మిషన్ భగీరథ ఇంజినీర్ శ్రీనివాస్, పీఓడబ్ల్యూ నరసింహారావు ఉన్నారు.

### పేద విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు

తుంగతుర్తి, నవంబర్ 11 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థినికి సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలోఎమ్మెల్యే మందుల సామేలు చేయూత అందించారు. గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో ప్రతిభ కనబర్చి కామినేని దంత